విశాలాంధ్ర అనకాపల్లి
పేజి నెం. 6
బుధవారం 2, అక్టోబర్, 2024

రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ చైర్మెన్‌కు సత్కారం

విశాలాంధ్ర - బుచ్చయ్యపేట: టీడీపీ రాష్ట్ర హౌసింగ్ బోర్డు చైర్మెన్‌గా నియమితులు అయిన బత్తుల తాతయ్యబాబుని వారి స్వగృహం వద్దానికి అనకాపల్లి జిల్లా యాదవ సంక్షేమ సంఘం అధ్యక్షులు భరణికాన సాయినాధ బాబూరావు ఆధ్వర్యంలో కలసి సత్కరించి శు భాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా యాదవ సంఘము గౌరవాధ్యక్షులు భరణికాన నరసింహమూర్తి, జిల్లా ప్రధాన కార్యదర్శి సబ్బి శ్రీనివాసరావు, అనకాపల్లి నియోజకవర్గం అధ్యక్షులు పంచదార్ల సూరిబాబు, జిల్లా ఉపాధ్యక్షులు వియ్యపు సింహాచలం యాదవ్, బుచ్చియ్య పేట మండల యాదవ సంఘం అధ్యక్షులు సింగంపల్లి రమేష్, ఉపాధ్యక్షులు వియ్యపు రామారావు, తదితర కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

విశాఖ స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణ ఆపాలి

ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్, ఎస్ఎఫ్ఐ, పీడీఎస్ఓ, డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో నిరసన దీక్షలు

విశాలాంధ్ర - అనకాపల్లి: విశాఖ స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణను ఆపాలని, సెయిల్లో విలీనం చేసి, సొంత గనులు కేటాయించాలని, ఖాళీ ఉద్యోగాలు భర్తీ చేయాలని కోరుతూ జిల్లా ప్రధాన కేంద్రంలో గల నాలుగు రోడ్లు జంక్షన్ వద్ద ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్, ఎస్ఎఫ్ఐ, పీడీఎస్ఓ, డీవైఎఫ్ఐ విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో మంగళవారం నిరసన దీక్షలకు దిగారు. డీవైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు సిహెచ్ శివాజీ ఆధ్వర్యంలో జరిగే దీక్ష శిబిరాన్ని ఉక్కు పోరాట కమిటీ కో కన్వీనర్ రాజాన దొరబాబు, సిఐటియూ జిల్లా ఉపాధ్యక్షులు గనిశెట్టి సత్యనారాయణ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విశాఖ స్టీల్‌ప్లాంట్ 32 మంది ప్రాణత్యాగాలతో 67 మంది ఎమ్మెల్యేల రాజీనామాలతో, 64 గ్రామాలు, 16500 మంది నిర్వాసితుల 22 వేల ఎకరాలు త్యాగాలు చేసిన భూములతో విద్యార్థి యువజన ప్రజా సంఘాల పోరాటాల ప్రతిఫలంగా ఏర్పాటు చేశారని గుర్తు చేశారు. కానీ 2014లో నరేంద్ర మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన దగ్గర నుండి విశాఖ స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణ చేసి ఆదానికో, అంబానికో అప్పచెప్పాలనే కుట్రతో వ్యవహరిస్తూ ప్రైవేటుపరం చేయాలని కుట్రతోనే సొంత గనులు ఇవ్వడం లేదని ఆరోపించారు. విశాఖ స్టీల్‌ప్లాంట్ నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం 4,890 కోట్లు ఇస్తే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు 44 వేల కోట్లు విశాఖ స్టీల్‌ప్లాంట్ పన్ను రూపంలో చెల్లించిందన్నారు. సెప్టెంబర్ 17న ముఖ్యమంత్రి స్టీల్‌ప్లాంట్ గురించి మీడియాలో మాట్లాడవలసి వచ్చిందని స్థానిక ఎంపి, ఎంఎల్ఎలు దీక్షా శిబిరం వద్దకు వెళ్ళి ప్రసంగించారని అయినా నేటికి స్టీల్‌ప్లాంట్ పరిస్థితిలో మార్పు లేదని, ఇటీవల కేంద్రం 500 కోట్లు మంజూరు చేసిందని, రూ.235 కోట్లు జీఎస్టికి మిగిలిన రూ.265 కోట్లు బ్యాంకు లోన్లకు జమ చేశారని తెలిపారు. సెయిల్లో విలీనం చెయ్యటానికి ఎటువంటి ప్రయత్నాలు చేయలేదన్నారు. ముఖ్యమంత్రి ఇటీవల మీడియా ప్రసంగంలో ప్రైవేటు స్టీల్ కంపెనీలు సమర్థవంతంగా నడుస్తున్నాయని కితాబు ఇస్తూ విశాఖ స్టీల్ భ్రష్టు పట్టిందని వ్యాఖ్యానించడం దారుణమన్నారు. కేంద్రాన్ని మాటిమాటికి డబ్బులు అడగలేమని, స్టీల్ ప్లాంట్ సెంటిమెంట్ పనిచేయదని స్టీల్‌ప్లాంట్ కార్మికులపై నెపం నెట్టే ప్రయత్నం చేశారని మండిపడ్డారు. జనసేన నాయకుడు విశాఖ స్టీల్‌ప్లాంట్ ట్రేడ్ యూనియన్స్ వల్లనే నాశనం అయిందని యూనియన్లపై దాడికి పూనుకున్నాడని, కేంద్ర బీజేపీతో కుమ్మక్కై టీడీపీ, జనసేనలు విశాఖ స్టీల్‌ను దెబ్బతీయడానికి సిద్ధం అవుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎం.రమణ, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ఫణీంద్ర, పీడీఎస్ఓ రాష్ట్ర అధ్యక్షులు భాస్కర్, డీవైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు నాని, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి వి.రాజు, ఎస్ఎఫ్ఐ నాయకులు గీత కృష్ణ, రమణ, బాలాజీ, డీవైఎఫ్ఐ నాయకులు, శ్రీను, అప్పలరాజు, మోహన్, ఏఐఎస్ఎఫ్ నాయకులు బాల్లి, పీడీఎస్ఓ నాయకులు జానకిరామ్, ఏఐవైఎఫ్ నాయకులు కళ్యాణ్ పాల్గొన్నారు.

దీక్షలకు ఎమ్మెల్యే కొణతాల మద్దతు

స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా విద్యార్థి సంఘాలు తలపెట్టిన దీక్షలకు మద్దతుగా ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ దీక్షా శిబిరానికి వచ్చి మద్దతు తెలిపారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణ చేయాలనే నిర్ణయానికి మేము వ్యతిరేకమని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కూడా కేంద్ర మంత్రితో మాట్లాడుతున్నారని సెయిల్లో విలీనం చేయాలా లేక సొంత గనులు కేటాయించాలా అనే విషయంపై కసరత్తు జరుగుతుందని తెలిపారు. ఇదిలా ఉండగా దీక్షలకు రైతు స్వరాజ్య వేదిక రాష్ట్ర కో కన్వీనర్ గాడి బాలు, ఐద్వా జిల్లా కారదర్శి డి.వరలక్ష్మి మద్దతు తెలిపారు.

ఏపీఓగా సూర్యమణి బాధ్యతల స్వీకరణ

విశాలాంధ్ర - గొలుగొండ: గొలుగొండ మండలం జాతీయ ఉపాధి హామీ పథకం అసిస్టెంట్ ప్రాజెక్ట్ అధికారి (ఏపీఓ) సూర్య మణి బాధ్యతలు చేపట్టారు. ఇప్పటివరకు రోలుగుంట మండలంలో ఏపీఓగా బాధ్యతలు నిర్వహించిన సూర్యమణి ఇప్పటివరకు మండలం ఇన్చార్జిగా బాధ్యతలు నిర్వహించిన రాధిక నుండి బాధ్యతలు తీసుకున్నారు.

లబ్ధిదారులకు పెన్షన్లు పంపిణీ

విశాలాంధ్ర - చీడికాడ: మండలంలోని ఖండివరం తదితర గ్రామాలలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అందిస్తున్న పెన్షన్లను తెల్లవారుజామును నుండి లబ్ధిదారులకు పంపిణీ చేసారు దీర్ఘకాలిక వ్యాధితో బాధపడుతున్న గ్రామానికి చెందిన కుచ్చు దినేష్ కు మాజీ ఎంపీపీ కుచ్చు కళావతి చేతుల మీదగా పది వేల రూపాయలు సెక్రటరీ వీర్రాజు అందజేశారు జైతవరం గ్రామానికి చెందిన ఒబ్బలరెడ్డి గంగునాయుడుకు సర్పంచ్ కోడూరు సత్యవతి చేతుల మీదుగా పదివేల పెన్షన్లు అందజేశారు ఈకార్యక్రమంలో సర్పంచ్ శిరంరెడ్డి లక్ష్మి గెంజి బాలాజీ షైక్ సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు

దొండపాడు: దొడవరం ఎమ్మెల్యే కె.ఎస్.ఎన్.ఎస్.రాజు స్వయంగా మండలంలోని లక్కవరం, గవరవరం గ్రామాల్లో మంగళవారం వేకువ జామునే ప్రభుత్వ ఫించన్లు పంపిణీ చేశారు. దివ్యాంగులైన బి.నాగరాజు, పల్లి సన్యాసినాయుడు, బి.పల్లవి తదితరులకు రూ.15,000లు చొప్పున ఫించన్లు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజు మాట్లాడుతూ వృద్ధులు, దివ్యాంగులు, దీర్ఘ కాలిక రోగులకు ప్రభుత్వ ఫించన్ ఓ వరంలా ఉపయోగపడాలి అన్నారు. ఎమ్మెల్యే వెంట ఎం.పి.డి.ఓ అంజనేయులు, వీఆర్వో, సచివాలయం సిబ్బంది, గ్రామ సర్పంచ్ శీరంరెడ్డి వెంకటరమణ (శ్రీను), మాజీ జెడ్పీటీసీ కసిరెడ్డి సత్య రాజు తదితరులు పాల్గొన్నారు.

నక్కపల్లి: మండలంలోని పలు గ్రామాల్లో అర్హులైన వారికి అధికారులు, ప్రజా ప్రతినిధులు ఇంటింటికి వెళ్ళి పెన్షన్లు పంపిణీ చేశారు. ఈ మేరకు ఎంపీడీఓ దేవుకూరి సీతారామరాజు ఆధ్వర్యంలో పెన్షన్ పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రజా ప్రతినిధులు, పలువురు అధికారులు పాల్గొన్నారు.

అచ్యుతాపురం: ఇంటింటికి వెళ్లి పింఛన్ పంపిణీ చేసే సమయంలో పేదల కళ్లల్లో ఆనందం చూసి చాలా సంతోషంగా ఉందని ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ అన్నారు. మంగళవారం మండలంలో ఎం.జగన్నాధపురం గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పింఛన్ పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు జనపరెడ్డి శ్రీనివాసరావు, జైలపుడి శ్రీరామదాసు, కోరుపోలు చిన్నారావు, ద్వారపురెడ్డి బాబ్జి, కరెడ్ల సూర్యప్రకాశరావు తదితరులు పాల్గొన్నారు.

మునగపాక: టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కర్రి సాయికృష్ణ ఎలమంచిలి నియోజకవర్గం మునగపాకలో ఎస్సీ కాలనీ, సంతబయలు యాదవ్ స్ట్రీట్ లబ్దిదారులకు పింఛన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సాయికృష్ణ మాట్లాడుతూ గత ప్రభుత్వంలా పెంచుతామన్న రూపాయలు సంవత్సరానికి 250 చొప్పున కాకుండా ఒకేసారి 1000 రూపాయలు పెంచిన ఘనత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకే దక్కిందని కూటమి ప్రభుత్వానికి చెందుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకులు మునగపాక గ్రామ శాఖ అధ్యక్షులు దాడి శివ, ఆదారి లక్ష్మణరావు, బీలా లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.

ఆంధ్ర చెస్ అసోసియేషన్ ఉపాధ్యక్షునిగా వెంకటేశ్వరరావు

విశాలాంధ్ర - నర్సీపట్నం: ఆంధ్రప్రదేశ్ చెస్ అసోసియేషన్ నూతన కార్యవర్గ ఎన్నిక ఆదివారం విజయవాడలో నిర్వహించారు. స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్, ఆల్ ఇండియా చెస్ ఫెడరేషన్ పరిశీలకుల ఆధ్వర్యంలో జరిగిన ఈ ఎన్నికలలో నర్సీపట్నంకు చెందిన మాకిన వెంకటేశ్వరరావు అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షునిగా ఎన్నికయ్యారు. మంగళవారం ఆయన నర్సీపట్నంలో విలేకరులతో మాట్లాడుతూ నూతనంగా ఎన్నికైన కార్యవర్గం మూడు సంవత్సరాల పాటు చదరంగం క్రీడాభివృద్ధిపై సేవలందిస్తుందన్నారు. తాను రాష్ట్ర ఉపాధ్యక్షునిగా ఎన్నిక కావడానికి సహకరించిన రాష్ట్రంలోని 19 జిల్లాల్లో ఉన్న కార్యవర్గ సభ్యులకు, చైర్మన్ కె.వి.శర్మకి, సీఈఓ జ్వాలాముఖి తదితరులకు ధన్యవాదాలు తెలిపారు.

మానవత స్వచ్ఛంద సేవా సంస్థకు నందమూరి కల్చరల్ యూత్ విరాళం

విశాలాంధ్ర - పాయకరావుపేట: మానవత స్వచ్ఛంద సేవా సంస్థ చేస్తున్న సేవా కార్యక్రమాలకు ఆకర్షితులైన నందమూరి కల్చరల్ యూత్ అసోసియేషన్ రూ.5 వేలు విరాళాన్ని చెక్కు రూపంలో అందజేశారు. ఈ సందర్భంగా నందమూరి కల్చరల్ యూత్ నియోజకవర్గ అధ్యక్షులు చింతకాయల రాంబాబు మాట్లాడుతూ మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో చేస్తున్న సేవా కార్యక్రమాల్లో తమ వంతు భాగంగా సహాయాన్ని అందించమన్నారు. విజయవాడ వరద బాధితుల సహాయ నిధికి కూడా విరాళాన్ని అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షులు పెదిరెడ్డి చిట్టిబాబు, సేవా సంస్థ గౌరవ అధ్యక్షులు పెదిరెడ్డి ప్రసాద్, చైర్మన్ బాబీవల్లి చినబాబు, అధ్యక్షులు టెక్కలి వెంకట రామకృష్ణ, కార్యదర్శి మొల్లేటి నారాయణమూర్తి, గౌరవ సభ్యులు వెలుగుల అర్జునరావు, నందమూరి కల్చరల్ యూత్ అధ్యక్షులు విశ్వనాథుని శ్రీనివాస్, గదుల అచ్చిబాబు, బత్తిన గోవింద్, దువ్వు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

జిల్లా స్థాయి వాలీబాల్ పోటీలు

విశాలాంధ్ర - యస్.రాయవరం: మండలంలో పెద గుమ్ములూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జిల్లాస్థాయి వాలీబాల్ పోటీలు నిర్వహించారు. స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో అండర్- 17 బాలుర బాలికల విభాగాలలో ఉమ్మడి విశాఖ జిల్లా పరిధిలో క్రీడాకారులను రాష్ట్ర స్థాయికి ఎంపిక కోసం జిల్లా స్థాయి పోటీలను నిర్వహించారు. ఈ పోటీలను టీడీపీ సీనియర్ నాయకులు ఏజర్ల సవిన్ రాజు చేతుల మీదుగా ప్రారంభించారు. స్థానిక పాఠశాల ఆధ్వర్యంలో అల్లూరి సీతారామరాజు, అనకాపల్లి జిల్లా నుంచి వచ్చిన క్రీడాకారులకు ప్రత్యేక సదుపాయాలు ఏర్పాటు చేశారు. ఈ పోటీల్లో గెలుపొందిన క్రీడాకారులకు డిప్యూటీ డిఈఓ అప్పారావు, మాజీ ఎంపీపీ వై. వినోద్ రాజుల చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకులు అల్లు నరసింహమూర్తి, అల్లు మోహన్, శ్రీ ఆదర్శ పబ్లిక్ స్కూల్ కరస్పాండెంట్ సీతారామరాజు, ఉపాధ్యాయులు, వ్యాయామ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

రహదారి భద్రతపై అవగాహన

విశాలాంధ్ర - పరవాడ: పరవాడ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు మంగళవారం రహదారి భద్రతపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీస్ ఇన్‌స్పెక్టర్ ఆర్.మల్లికార్జునరావు విద్యార్థులకు పలు అంశాలపై అవగాహన కల్పించారు. రోడ్డు భద్రతకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ప్రమాదాల్లో పాటించాల్సిన మెళకువలు వివరించారు. మద్యం సేవించి వాహనాలు నడపరాదన్నారు. మైనర్ డ్రైవింగ్ వల్ల జరిగే అనర్ధాలను వివరించారు. వాహనాలపై ప్రయాణం చేసేవారు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలన్నారు. వీటి ద్వారా వీలైనంత వరకు ప్రమాదాలను నివారించ వచ్చని సూచించారు. వాహనానికి సంబంధించిన రికార్డులు, లైసెన్స్ విధిగా ఉండాలన్నారు. సీటు బెల్ట్ ధరించడం, సిగ్నల్స్ నియమాలు వంటివి వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ జీవీ నారాయణరావు, అధ్యాపకులు జి.శ్రీధర్, లక్ష్మి, క్యాంపస్ సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

తహశీల్దార్‌ను కలిసిన ఎంపీటీసీల ఫోరం

విశాలాంధ్ర - బుచ్చియ్యపేట: ఇటీవల మండలానికి నూతన ఎమ్మార్వోగా బదిలీపై వచ్చి బాధ్యతలు స్వీకరించిన ఎం.లక్ష్మిని బుచ్చియ్యపేట మండలం కేపీ అగ్రహారం గ్రామానికి చెందిన కూటమి నాయకులు మంగళవారం నూతన తహశీల్దార్‌ను మర్యాద పూర్వకంగా కలిశారు. మండల ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు దేవర అప్పారావు, గ్రామ టిడిపి అధ్యక్షులు అద్దూరి శ్రీను ఆధ్వర్యంలో పలువురు కూటమి నాయకులు తహశీల్దార్‌ను శాలువతో సత్కరించారు. అనంతరం గ్రామంలో ఉన్న రెవెన్యూ సమస్యలను త్వరిత గతిన పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాల సొసైటీ అధ్యక్షులు తూరిపల్లి వెంకటరమణ(కాసు), తూరుబిల్లి నూకరాజు, దేవర బుల్లి నాయుడు, గ్రామ జనసేన పార్టీ అధ్యక్షులు గోవింద్, మచ్చకర్ల సూరిబాబు, పలువురు కూటమి నాయకులు పాల్గొన్నారు.

భవన నిర్మాణ కార్మికులను ఆదుకోవాలి

విశాలాంధ్ర - ఎలమంచిలి రూరల్: ఇసుక కొరత సమస్య కారణంగా భవన నిర్మాణ కార్మికులు ఉపాధి కోల్పోతున్నారని తమను వెంటనే ఆదుకోవాలని కోరుతూ మంగళవారం జంపాలం గ్రామంలో ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్‌కు ఏఐటీయూసీ ఆధ్వర్యంలో భవన నిర్మాణ కార్మికులు వినతిపత్రం అందజేశారు. గత ప్రభుత్వ హయాంలో 20 కిలోమీటర్ల దూరంలో ఇసుక ర్యాంపు కారణంగా ఇసుక వినియోగదారులకు రవాణా ఖర్చులు రూపంలో అదనపు భారం పడుతుందని, అందువల్ల ఎలమంచిలి సమీపంలోనే ఇసుక ర్యాంపు ఏర్పాటు చేయాలని వారు కోరారు. నాలుగు సంవత్సరాలుగా గత ప్రభుత్వం భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ క్లైములు చెల్లించలేదని వాటిని పరిశీలించి తగిన న్యాయం చేయాలని ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చి క్లైములు చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయకుమార్ మాట్లాడుతూ ఎలమంచిలిలో ఇసుక ర్యాంపు ఏర్పాటు చేసే విధంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ రాష్ట్ర కమిటీ సభ్యులు గనిశెట్టి ఏసుదాసు, భవన నిర్మాణ కార్మిక సంఘం ప్రతినిధులు ఏ.శంకర్రావు, బి.రాము టి.సూరిబాబు, జయరాం, నాగు తదితరులు పాల్గొన్నారు.

అక్టోబర్ 16 నుండి టెట్ పరీక్షలు: కలెక్టర్

విశాలాంధ్ర బ్యూరో - అనకాపల్లి: అక్టోబర్ 16 నుండి 20 వరకు టెట్ పరీక్షలు అనకాపల్లి జిల్లాలోని పరీక్ష కేంద్రంలో జరుగుతాయని జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ తెలిపారు. ఈ పరీక్ష జిల్లాలో ఒకే సెంటర్‌లో రెండు పూటలా ఉదయం 9.30 నుండి 12 వరకు, మధ్యాహ్నం 2.30 నుండి 5 గంటల వరకు జరుగుతాయని, ఆన్‌లైన్‌లో పరీక్ష జరుగుతుందని, 600 మంది అభ్యర్థులు హాజరు కానున్నారని తెలిపారు. మంగళవారం కలెక్టర్ టెట్ పరీక్ష ఏర్పాట్లపై వెబెక్స్ ద్వారా సమావేశం నిర్వహించి కలెక్టర్ పలు సూచనలను జారీ చేశారు. పరీక్ష కేంద్రానికి డిపార్టుమెంటల్ అధికారిగా ఎంఈఓ పరవాడ సాయి శైలజను నియమించినట్లు, అదే విధంగా ఫ్లయింగ్ స్క్వాడ్‌ను నియమిస్తున్నారని తెలిపారు. పరీక్ష కేంద్రం వద్ద బందోబస్తు, 144 సెక్షన్ విధించాలని పోలీస్ అధికారులకు సూచించారు. ఆన్‌లైన్ పరీక్ష అయినందున నిరంతర విద్యుత్ సరఫరా పరీక్షా కేంద్రాలకు ఉండేలా చూడాలని విద్యుత్ అధికారులకు సూచించారు. ఆర్.టి.సి బస్సులను కేంద్రాలకు, బస్టాండ్‌కు నడపాలని, పరీక్ష రాసే అభ్యర్థులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా చూడాలన్నారు. ప్రతి కేంద్రం వద్ద మెడికల్ క్యాంపును ఏర్పాటు చేయాలని డి.ఎం.హెచ్.ఓకు ఆదేశించారు. హెల్ప్ డెస్కును డి.ఈ.ఓ కార్యాలయంలో ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. అభ్యర్థులు సందేహాల కోసం హెల్ప్ డెస్క్ 9441238141, 9490462025, 9177042789ను ఏర్పాటు చేసినట్టు తెలిపారు. ఈ సమావేశంలో అడిషనల్ ఎస్పీ దేవ ప్రసాద్, జిల్లా విద్యా శాఖాధికారి వెంకట లక్ష్మమ్మ ఇతర అధికారులు పాల్గొన్నారు.

కార్మికులకు కనీస వేతనం అమలు చేయాలి

విశాలాంధ్ర - అనకాపల్లి: జిల్లాలో వివిధ ప్రభుత్వ ఆసుపత్రిలో పని చేస్తున్న శానిటేషన్, సెక్యూరిటీ, ఫెస్ట్ కంట్రోల్, సూపర్ వైజర్ కార్మికులకు ప్రభుత్వం జీవో ప్రకారం కనీస వేతనం అమలు జరిగే చర్యలు తీసుకోవాలని ఆంధ్రప్రదేశ్ మెడికల్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) జిల్లా ప్రధాన కార్యదర్శి కోన లక్ష్మణ కోరారు. మంగళవారం స్థానిక జనసేన కార్యాలయంలో అనకాపల్లి శాసనసభ్యులు కొణతాల రామకృష్ణకు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా కోన లక్ష్మణ మాట్లాడుతూ కార్మికుల సమస్యలు పరిష్కారం చేయాలని, బకాయి పడ్డ జీతాలు చెల్లించాలని నెల రోజులుగా నల్ల బ్యాడ్జి ధరించి నిరసన తెలుపుతున్నా గుత్తేదారులు సకాలంలో జీతాలు ఇవ్వడం లేదన్నారు. కార్మికుల సమస్యలను పరిష్కరించకపోతే ఈనెల 6 నుంచి విధులు బహిష్కరిస్తామని అన్నారు. స్పందించిన ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ మాట్లాడుతూ సమస్యను సంబంధిత అధికారులకు మాట్లాడి పరిష్కారం చేస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో వెంకట లక్ష్మి, నాగ మణి, ఎస్.సంతోష్, ఎన్.వర ప్రసాద్, కిరణ్, గౌతమ్ రెడ్డి, రామకృష్ణ, అదవి రాజు, బి.ఎల్. రాజు పాల్గొన్నారు.

ఉచిత ఇసుక అందించి ఉపాధి కల్పించాలి

విశాలాంధ్ర - రాంబిల్లి: భవన నిర్మాణ కార్మికులకు కూటమి ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం ఉచిత ఇసుక అందించి నిర్మాణ కార్మికులకు ఉపాధి కల్పించాలని మండలంలోని పెద్దకలవలపల్లి, రాంబిల్లి గ్రామాలలో సిఐటియు ఆధ్వర్యంలో మంగళవారం ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు జి.దేవుడునాయుడు మాట్లాడుతూ గత నాలుగు నెలలుగా ఇసుక లేక నిర్మాణ కార్మికులు అనేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే ఉచిత ఇసుక అందించి ఉపాధి కల్పిస్తామని హామీ ఇచ్చి నేడు జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం కన్నా ఇసుక రేటు అధికంగా పెంచి అమ్ముతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం తక్షణమే జోక్యం చేసుకొని ఉచిత ఇసుకను అందించాలని అలాగే భవన నిర్మాణ కార్మికులకు పెండింగ్ క్లైములు, బిల్డింగ్ వెల్ఫేర్ బోర్డు నుంచి అందించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కన్వీనర్ సిహెచ్ రామకృష్ణ, శ్రీ దుర్గాంబిక భవన నిర్మాణ సంఘం అధ్యక్షులు ఎస్.రాంబాబు, కొత్తమ్మ తల్లి భవన నిర్మాణ సంఘం అధ్యక్షులు ఎస్.రాము, చిన్న కలవలపల్లి గ్రామ సర్పంచ్ వై.శ్రీనివాస్ రెడ్డి, భవన నిర్మాణ కార్మికులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ఉచితంగా కంటిఅద్దాలు పంపిణీ

విశాలాంధ్ర - పాయకరావుపేట: కాకినాడ సంకురాత్రి ఫౌండేషన్ ఆధ్వర్యంలో మండలంలోని గుంటపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు ఉచిత కంటి పరీక్షలు నిర్వహించి, అవసరమైన 20 మందికి కంటిఅద్దాలు ఉచితంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి.రామారావు కంటి రక్షణకు తీసుకోవలసిన జాగ్రత్తలు గురించి వివరించారు. సంకురాత్రి ఫౌండేషన్ సేవలని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు నాగార్, సుధాకర్, శ్రీనివాసరావు, రవిబాబు, రాజుబాబు, రాంగోపాల్, శ్యామ్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

రహదారి మరమ్మతులకు శ్రీకారం

విశాలాంధ్ర - రావికమతం: కొత్తకోటలో గతుకులమయంగా ఉన్న రహదారికి మరమ్మతులు చేపడుతున్నారు. ఎస్ఐ కె.శ్రీనివాసరావు, గ్రామ పంచాయతీ కోన లోవరాజు, ఉపసర్పంచ్ పందల దేవ తదితరులు క్షేత్రస్థాయిలో పరిశీలించి తాత్కాలికంగా రవాణాకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా స్థానికంగా అందుబాటులో గల మెటీరియల్ తెప్పించి జేసీబీల ద్వారా మరమ్మతులు చేయిస్తున్నారు. హైస్కూల్ గోడను ఆనుకొని ఆక్రమణలో ఉన్న వాటిని తొలగించాలని ఆ ప్రాంత ప్రజలు విజ్ఞప్తి చేశారు.

స్కూల్ అసిస్టెంట్‌కు పదవీ విరమణ సత్కారం

విశాలాంధ్ర - రావికమతం: సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయునిగా స్కూలు అసిస్టెంట్‌గా బాధ్యతలు నిర్వహించిన రొంగలి దేముడు పదవీ విరమణ అభినందన సభ మంగళవారం కొత్తపట్నం జిల్లా పరిషత్ హై స్కూల్ ప్రాంగణంలో ఆ పాఠశాల ఉపాధ్యాయులు, స్కూల్ కమిటీ ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఉత్తరాంధ్ర ఉపాధ్యాయుల పూర్వ ఎమ్మెల్సీ గాదె శ్రీనివాసులు నాయుడు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని ఆయన మాట్లాడుతూ దేముడు చేసిన సేవలను కొనియాడారు. సమయపాలన, నిబద్ధత, కార్యదక్షిత గల సుగుణాలు దేవుడుబాబులో ఉన్నాయన్నారు. అనంతరం దేవుడుబాబు దంపతులను శాలువాలతో సత్కరించి మెమొంటో అందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పిఆర్టియు అధ్యక్షులు డి.గోపీనాథ్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు కృష్ణకుమారి, రావికమతం ఎంఈఓ నవర బ్రహ్మాజీ, రోలుగుంట ఎంఈఓ జగ్గారావు, పి.ఆర్.టి.యు రాష్ట్ర కార్యదర్శి జి.పి.యస్. నాయుడు, మండల పిఆర్టియు అధ్యక్షులు ప్రకాష్, కొత్తపట్నం గ్రామ సర్పంచ్ సురేష్, గంపవానిపాలెం గ్రామ సర్పంచ్ రామకృష్ణ, కో ఆప్షన్ ఎంపిటిసి గాలి రమణబాబు పాల్గొన్నారు.

నేడు వడ్డాదిలో మెగా రక్తదాన శిబిరం

విశాలాంధ్ర - బుచ్చయ్యపేట: అనకాపల్లి జిల్లా బుచ్చయ్యపేట మండలం వడ్డాది గ్రామంలో అమ్మ హెల్పింగ్ హార్ట్స్, వివిధ స్వచ్ఛంద సేవా సంస్థల ఆధ్వర్యంలో గ్రామీణ ప్రాంతాలు ఐక్యతను దశ దిశలుగా వ్యాపించే విధంగా అక్టోబర్ - 2 బుధవారం గాంధీ జయంతి సందర్భంగా స్వచ్ఛంద మెగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. 1000 యూనిట్ల బ్లడ్ సేకరణ లక్ష్యంగా పనిచేయాలని పిలుపు ఇచ్చారు

తహాశీల్దార్‌గా రమేష్‌బాబు బాధ్యతల స్వీకరణ

విశాలాంధ్ర - యస్.రాయవరం: ఎస్.రాయవరం మండల తహాశీల్దార్‌గా జె.రమేష్ బాబు బాధ్యతలు స్వీకరించారు. ఈ స్థానంలో పనిచేసిన తహాశీల్దార్ విజయకుమార్‌కు అనకాపల్లి బదిలీ అవ్వడంతో ఆ స్థానంలోని కె.కోటపాడులో పనిచేస్తున్న రమేష్ బాబును నియమించారు. దీంతో మంగళవారం ఆయన బాధ్యతలు స్వీకరించి సిబ్బందిని పరిచయం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల సర్వేయర్ త్రిమూర్తి, ఆర్ఐ వినయ్, సీనియర్ అసిస్టెంట్ మణికంఠ, వీఆర్వోలు నూకరాజు, గోపి తదితరులు పాల్గొన్నారు.

డిప్యూటీ తహాశీల్దార్‌గా నీరజ

విశాలాంధ్ర - యస్.రాయవరం: ఎస్.రాయవరం మండలం డిప్యూటీ తహాశీల్దార్‌గా ఎం.వి.ఎస్ నీరజ బాధ్యతలు స్వీకరించారు. ఈ స్థానంలో పనిచేస్తున్న కుమారస్వామికి కసింకోట బదిలీ కావడంతో ఆ స్థానంలోని అచ్యుతాపురం లో పనిచేస్తున్న నీరజాను నియమించారు. దీంతో మంగళవారం బాధ్యతలు స్వీకరించి సిబ్బందిని పరిచయం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల సర్వేయర్ త్రిమూర్తి, ఆర్ ఐ వినయ్, సీనియర్ అసిస్టెంట్ మణికంఠ, నూకరాజు, గోపి, వీఆర్ఏల సంఘం నాయకుడు లోవరాజు తదితరులు పాల్గొన్నారు.

మండల స్థాయి చెకుముకి పోటీల్లో దార్లపూడి విద్యార్థులు ప్రతిభ

విశాలాంధ్ర - యస్.రాయవరం: మండల స్థాయి చెకుముకి పోటీల్లో విద్యార్థులు ప్రతిభ కనబరిచినట్లు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయిని రమణశ్రీ తెలిపారు. మండల స్థాయిలో జరిగిన పోటీల్లో ఈ పాఠశాల విద్యార్థిని పినపోలు భువన, సందీప్ ద్వితీయ స్థానం సాధించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆ మాట్లాడుతూ ఈ పోటీలు ద్వారా విద్యార్థుల్లో మంచి ఆలోచన జరుగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా ఈ విద్యార్థులను పలువురు అభినందించారు.

ఇసుక లారీలకు జరిమానా

విశాలాంధ్ర - నక్కపల్లి: మండలంలో మంగళవారం స్థానిక సిఐ కుమారస్వామికి వచ్చిన సమాచారం మేరకు వేంపాడు టోల్ ప్లాజా వద్ద రాజమండ్రి నుండి అచ్యుతాపురానికి భారీగా తరలి వెళ్తున్న నాలుగు ఇసుక లారీలను అదుపులోకి తీసుకుని జరిమానా విధించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

పరవాడ తహాశీల్దార్‌గా అంబేడ్కర్

విశాలాంధ్ర - పరవాడ: పరవాడ తహాశీల్దార్‌గా ఎస్వీ అంబేడ్కర్ మంగళవారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఆయన ఇటీవల జరిగిన తహాశీల్దార్ల బదిలీల్లో నక్కపల్లి మండలం నుంచి పరవాడ వచ్చారు. ఇంతవరకూ తహాశీల్దార్ ఇన్‌చార్జ్‌గా హెచ్‌డిటి శాంతి భూషన్ వ్యవహరించారు. ఆయన బదిలీపై అచ్యుతాపురం ల్యాండ్ ఎక్విజిషన్ విభాగానికి బదిలీ అయ్యారు. కాగా, హెచ్‌డిటిగా కశింకోట మండలం నుంచి రమేష్‌నాయుడు ఇక్కడ విధుల్లో చేరారు. ఈ సందర్భంగా బాధ్యతలు స్వీకరించిన తహాశీల్దారుకు రెవెన్యూ సిబ్బంది, విఆర్వోల సంఘం నాయకులు పుష్పగుచ్ఛాలు అందజేసి అభినందనలు తెలిపారు. ఆయనకు అభినందనలు తెలిపిన వారిలో విఆర్వోల సంఘం అధ్యక్షుడు బి. శ్రీనివాస్, కార్యదర్శి ఎం.వెంకటేశ్వర్లు, జి. భుజంగరావు తదితరులున్నారు.

పింఛన్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే బండారు

విశాలాంధ్ర - వి.మాడుగుల: మాడుగుల మండలం ఎం.గదబూరు గ్రామంలో ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి వృద్ధులకు ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తహాశీల్దార్ కే.రమాదేవి, ఇన్‌చార్జ్ ఎంపిడిఓ జివిఎస్.గోపాలరావు, సర్పంచ్ యడ్ల కళావతి, డిటి లక్ష్మయ్య, పంచాయతీ కార్యదర్శి సిహెచ్.నాయుడు, శరత్ చంద్ర, నూతన్, పలువురు అధికారి పాల్గొన్నారు.

పీహెచ్‌సీలో అంతర్జాతీయ వృద్ధుల దినోత్సవం

విశాలాంధ్ర - గొలుగొండ: 60 సంవత్సరాల పైబడిన వృద్ధులు తగిన ఆరోగ్య జాగ్రత్తలు తీసుకోవాలని గొలుగొండ ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి శ్యామ్ కుమార్ తెలిపారు. మంగళవారం అంతర్జాతీయ వృద్ధుల దినోత్సవం సందర్భంగా డాక్టర్ శ్యామ్ కుమార్ ఆధ్వర్యంలో పీహెచ్‌సీలో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ శ్యాం కుమార్ మాట్లాడుతూ 60 సంవత్సరాల పైబడిన వృద్ధులు ఆరోగ్య జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. తరచుగా ఎదుర్కొనే బిపి, షుగర్, కీళ్ల నొప్పులు వంటి వాటిపై ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక పిహెచ్‌సి వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

జైతవరం, బైలుపూడిలో పొలం పిలుస్తోంది

విశాలాంధ్ర - చీడికాడ: మండలంలోని జైతవరం, బైలుపూడి గ్రామాలలో వ్యవసాయ శాఖ యంఏఓ యం.రమాదేవి ఆధ్వర్యంలో పొలంపిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వరి పంటలో వచ్చే పొడ ఆకుముడత, మణిపండు, ఆకుఎండు తెగుళ్ల వాటి లక్షణాలు నివారణ గురించి రైతులకు వివరించారు. వరిచేనులో పురుగుల మందు వాడకం తీసుకోవలసిన జాగ్రత్తలు తెలియచేసారు. ఈ కార్యక్రమంలో జాజిమొగ్గల సత్యనారాయణ, యంపిటీసి పైలా ముత్యాలనాయుడు, సిబ్బంది సాయి, ప్రసాద్, రమణ తదితరులు పాల్గొన్నారు.

హోంగార్డు కుమారుడికి ఉద్యోగం

విశాలాంధ్ర - అనకాపల్లి: స్టీల్‌ప్లాంట్‌లో డిప్యూటేషన్‌లో పని చేస్తూ అనారోగ్యంతో మృతి చెందిన హోంగార్డు పైలా అప్పలనాయుడు పోలీసు శాఖకు చేసిన సేవలను గుర్తించి వారి కుటుంబాన్ని ఆదుకునే దిశగా హోంగార్డు పైలా అప్పలనాయుడు కుమారుడు శ్రీనివాసుకు మంగళవారం కారుణ్య నియామకం కింద హెూంగార్డుగా ఉద్యోగం ఇప్పించి, ఉద్యోగ నియామక ఉత్తర్వుల పత్రాలను జిల్లా ఎస్పీ ఎం.దీపిక అందజేసి తన మానవత్వాన్ని చాటు కున్నారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ హెూంగార్డు విధులకు సంబంధించి పోలీసు ఉద్యోగం విలువలను నేటి సమాజంలో నడుచుకోవలసిన తీరును నియామకపు ఉత్తర్వులు పొందిన వ్యక్తికి వివరించారు. తన తండ్రి మృతి చెందిన 3 నెలలు వ్యవధిలోనే, ఎస్పీ స్పందించి, తనకు పోలీస్ శాఖలో హెూంగార్డు ఉద్యోగం ఇప్పించి, తమ కుటుంబానికి ఆసరా కల్పించి నందుకు శ్రీనివాసు కృతజ్ఞతలు తెలుపుతూ, అంకిత భావంతో ఉద్యోగ నిర్వహణ చేస్తానని తెలిపారు.

పెన్షన్ల పంపిణీలో కలెక్టర్

విశాలాంధ్ర - సబ్బవరం: ఎన్టీఆర్ భరోసా పథకం కింద పెన్షన్ల పంపిణీ వంద శాతం పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ అధికారులను ఆదేశించారు. సబ్బవరం మండలంలోని అమృతపురం గ్రామం వద్ద మంగళవారం ఉదయం ఎన్టీఆర్ భరోసా పథకం కింద పెన్షన్ల పంపిణీలో భాగంగా లబ్ధిదారుల ఇంటి వద్దకే వెళ్లి పెన్షన్ల సొమ్మును జిల్లా కలెక్టర్ పంపిణీ చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ. జిల్లాలో ఎన్టీఆర్ భరోసా కింద సామాజిక భద్రత పెన్షన్లను తొలి రోజే పూర్తి స్థాయిలో పంపిణీ చేసేందుకు అన్ని రకాల చర్యలు తీసుకున్నామన్నారు. పూర్తిగా లబ్ధిదారుల ఇంటి వద్దకే వెళ్లి పెన్షన్ల పంపిణీ చేయడం చేయాలని అధికారులను ఆదేశించారు. ఎలాంటి ఇబ్బందులు లేకుండా పెన్షన్ల పంపిణీ సజావుగా చేపట్టాలని అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ సందర్భంగా పెన్షన్ల లబ్ధిదారులతో జిల్లా కలెక్టర్ మాట్లాడారు. మీకు ఎప్పటినుంచి పెన్షన్లు వస్తున్నాయి, ఇంటి వద్దకే వచ్చి పెన్షన్లను అందిస్తున్నారా అంటూ పలు వివరాలను ఆరా తీశారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఏ సంచాలకులు శచీదేవి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

లలితా దేవి వృద్ధాశ్రమ వార్షికోత్సవం

విశాలాంధ్ర - చీడికాడ: ప్రజల సహాయ సహకారాలతో లలితాదేవి వృద్ధాశ్రమం నడుస్తుందని నిర్వాహకురాలు యాళ్ల వెంకటలక్ష్మి అన్నారు. మండలంలోని అప్పలరాజుపురం వృద్ధఆశ్రమం 13వ వార్షికోత్సవ వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. పలువురు నిర్వాహకులు ఆమెను సన్మానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వృద్ధాశ్రమంలో ఎన్ని ఒడిదుడుకులు ఎదురైనా అందరి సహకారంతో నడిపిస్తున్నామన్నారు. ప్రతి నెల సరుకులు అందిస్తున్న పెనుమత్స సత్యనారాయణ సేవలు మరువలేనివన్నారు. ఈ కార్యక్రమంలో దంతులూరి గంగా భవాని, క్రాంతి, మణి, కే.సత్యప్రసాద్, ఎం.శ్రీనివాసరావు, వెంకటలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

పెన్షన్ల పంపిణీలో ఎమ్మెల్యే సుందరపు

విశాలాంధ్ర - యలమంచిలి: ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ రాష్ట్రంలో సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టడంతో పాటు అభివృద్ధి పనులు చేపట్టారని యలమంచిలి ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ అన్నారు. మంగళవారం యలమంచిలి మున్సిపాలిటీ 8వ వార్డు కాకివాని వీధిలో పెన్షన్ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన హామీలు నెరవేర్చడంతో పాటు అనేక సంక్షేమ పథకాల ప్రవేశపెట్టారన్నారు. రాష్ట్రంలో ఆర్థిక పరిస్థితి ఇబ్బందిగా ఉన్న పథకాల కొనసాగించడంతోపాటు కొత్త పథకాలను ప్రవేశపెడుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ పట్నం అధ్యక్షులు బద్ధపు శ్రీను, తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షులు నానాజీ, కొటారు సాంబ, అన్నం బాబ్జీ, కొటారు నరేష్, పప్పు సత్యనారాయణ, ఆదారి రమణబాబు, కర్రి రవి, కౌన్సిలర్ మజ్జి రామకృష్ణ, మున్సిపల్ కమిషనర్ బిజెఎస్ పి రాజు తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలలు దసరా సెలవులు ఖచ్చితంగా పాటించాల్సిందే

రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు సీతారాం

విశాలాంధ్ర - అనకాపల్లి: రాష్ట్రంలోని 25 జిల్లాలతో పాటు అనకాపల్లి జిల్లాలోని అన్ని యాజమాన్యాల పాఠశాలలు దసరా సెలవులను రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలను అనుసరించి ఈ నెల 3 నుండి నుండి 13 వరకు ఖచ్చితంగా పాటించాల్సిందేనని ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు గొండు సీతారాం అన్నారు. ఈ సెలవులను విద్యార్థులు వారి కుటుంబ సభ్యులు, రక్త సంబంధీకుల మధ్య జరుపుకునేందుకు కొన్ని నెలల ముందుగానే ప్రణాళికలు రూపొందించుకొని ఆనందోత్సాహాలు మధ్య జిల్లాలు, రాష్ట్రాలు దాటి ప్రయాణాలు చేస్తుంటారని, వీటిని నిలువరించే ప్రయత్నాలు చేయొద్దని సూచించారు. వీటిపై ఇప్పటికే తమకు ఫిర్యాదులు అందుతునే ఉన్నాయని అన్నారు,శత శాతం సెలవులు అమలుపై తమ కమిషన్ చైర్ పర్సన్ కేసలి అప్పారావు నేతృత్వంలోని అన్ని జిల్లాల ఉన్నతాధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసినట్టు తెలిపారు,ఈ సెలవులు అమలులో ఎవరికీ ఎటువంటి మినహాయింపులు ఉండబోవన్నారు,వివిధ పాఠశాలల్లో దసరా సంబరాలు పేరుతో పరోక్షంగా తరగతులు నిర్వహణ, పదో తరగతి విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించడానికి ప్రయత్నిస్తే ఇటువంటివి బాలల హక్కుల ఉల్లంఘనలుగా భావించి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ ప్రత్యేక దృష్టి నిలపనుందని అన్నారు. ఇటువంటి పాఠశాలలపై చట్ట ప్రకారం క్రిమినల్ చర్యలతో పాటు ఆయా పాఠశాలల గుర్తింపు రద్దుకు సిఫారసులు చేయనున్నట్టు తెలిపారు.

దివ్యాంగులకు ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ

విశాలాంధ్ర - రాంబిల్లి: ప్రజా భవిష్యత్‌కు భరోసా కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని టిడిపి రాష్ట్ర కార్యదర్శి దూళి రంగనాయకులు, రాంబిల్లి మండల జనసేన పార్టీ అధ్యక్షులు పప్పల నూకన్నదొరలు అన్నారు. మంగళవారం మండలంలో కొత్తపట్నం, గోవిందపాలెం గ్రామాలలో వృద్ధులు, దివ్యాంగులకు పింఛన్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా దూళి రంగనాయకులు మాట్లాడుతూ ఇచ్చిన మాటను నిలబెట్టుకు నేందుకు కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తుందన్నారు. దశల వారిగా హామీలన్ని అమలు చేస్తున్నమన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా మొదలైన ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమం వరుసగా నాలుగో నెల ఇంటి వద్దకే వచ్చి, ఒకటో తారీఖునే రూ.4 వేల పింఛన్ పంపిణీ చేయడం జరిగిందని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి ఒకటవ తారీఖున జరుగుతున్న పింఛన్ల జాతర కొనసాగుతుంది.అక్టోబర్ నెలకు సంభందించిన పింఛన్లలను పూర్తిస్థాయిలో పంపిణీ చేయడం జరిగింది పెంచిన పింఛన్లు ఇంటి వద్దకే వచ్చి పంపిణీ చేయడం వలన ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో కొత్తపట్నం మాజీ సర్పంచ్ కె. సత్యనారాయణ, సచివాలయ ఉద్యోగులు, బూత్ ఇంచార్జ్ లు,నాగేష్, రాంబాబు, కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఉక్కు కాంట్రాక్టు కార్మికుల జీవితాలు రోడ్డున పడేయొద్దు

విశాలాంధ్ర - చోడవరం: విశాఖ స్టీల్ ప్లాంట్ కాంట్రాక్టు కార్మికుల జీవితాలు రోడ్డున పడేయవద్దని ప్రైవేట్ కరుణ చేయొద్దని, పూర్తి సామర్థ్యంతో నడపాలని సి.ఐ.టి.యు. డిమాండ్ చేస్తోంది. కాంటాక్ట్ కార్మికులకు మద్దతుగా సి.ఐ.టి.యు. అనకాపల్లి జిల్లా కమిటీ తరపున మిడ్ డే మీల్స్ (ఎం.డి.ఎం) రాష్ట్ర అధ్యక్షురాలు గూనూరు వరలక్ష్మి మంగళవారం ఓ ప్రకటన విడుదల చేశారు. సంవత్సరాల తరబడి స్టీల్ ప్లాంట్ లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులు జీవితాన్ని అర్ధాంతరంగా రోడ్డుమీద పడేయొద్దని ధర్నా చేస్తున్న కార్మికులకు సిఐటియు అనకాపల్లి జిల్లా కమిటీ తరపున పూర్తిగా మద్దతు తెలియజేస్తున్నామన్నారు. కార్మికుల ఉసురు తీస్తున్న కేంద్ర ప్రభుత్వం, వారి చర్యలపైన, భవిష్యత్తుపై మాట్లాడలేని రాష్ట్ర ప్రభుత్వం అన్నారు. కార్మికులు భవిష్యత్తు కోసం కూటమి ప్రభుత్వం కనీసం ఆలోచనలేని దుస్థితిలో రాష్ట్ర ప్రభుత్వం ఉండడం దురదృష్టకరమన్నారు. స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ చేయమని ఊక దంపుడు మాటలు చెప్పిన ప్రభుత్వం, ఇప్పుడు ఇంత ప్రమాదకర పరిస్థితుల్లో కార్మికులు కంటే, కూటమి ప్రభుత్వం నరేంద్ర మోడీకి సలాం చేస్తూ కార్మికుల సమస్యలు పట్టించుకోకపోవడం దురదృష్టం అన్నారు. దీన్ని సి ఐ టి యు తీవ్రంగా ఖండిస్తుందని, ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం చొరవ తీసుకొని కార్మికులందరినీ విధుల్లోకి తీసుకోవాలని సిఐటియు జిల్లా కార్యదర్శి గూనూరువరలక్ష్మి డిమాండ్ చేశారు. లేనిపక్షంలో జిల్లాలోనే కాకుండా రాష్ట్రవ్యాప్తంగా కూడా ఆందోళనలు చేపడుతామని హెచ్చరించారు.

బాల గాంధీలుగా విద్యార్థులు

విశాలాంధ్ర - బుచ్చయ్యపేట: మండలంలోని కందిపూడి గ్రామ ప్రాథమికోన్నత పాఠశాలలో అక్టోబర్ 2వ తేదీ గాంధీ జయంతిని పురస్కరించుకుని పాఠశాల విద్యార్థినీ విద్యార్థులచే గాంధీయిజం అన్న నినాదంతో మహాత్ముని సిద్ధాంతాలను విద్యార్థుల ద్వారా ప్రజల్లోకి తీసుకువెళ్లాలన్న ఉద్దేశ్యంతో మంగళవారం గాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమాన్ని మండల విద్యా శాఖ అధికారి 2 కాశీ విశ్వేశ్వరరావు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బ్రిటీష్ వారికి వ్యతిరేకంగా వున్న భారతీయులను నిర్ధాక్షిణ్యంగా కాల్చి చంపేవారని, అటువంటి పరిస్థితుల్లో గాంధీ అహింసా, శాంతి, నిరసనల ద్వారా బ్రిటీష్ వారిని మన దేశం నుండి తరిమికొట్టారన్నారు. విద్యార్థులకు గాంధీ సిద్ధాంతాలైన శాంతి, సత్యం, అహింస పట్ల అవగాహన కల్పించే తీరుకు ఆనందం వ్యక్తం చేస్తూ పాఠశాల సిబ్బందిని కొనియాడారు. దిబ్బిడి హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు కె.సత్యారావు మాట్లాడుతూ పిల్లలతో దేశ నాయకుల వేషధారణలు, వివిధ రూపకాలు, నృత్య ప్రదర్శనలు వేయించడం ద్వారా వారి జీవితంలో లక్ష్యాలను నిర్దేచించుకోవచ్చాన్నారు. కార్యక్రమంలో దుర్గాప్రసాద్, దేముడు బాబు, శేషు కుమార్, మధు కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

నిరుద్యోగుల జీవితాలతో చెలగాటమాడుతున్న ప్రభుత్వాలు

విశాలాంధ్ర - చోడవరం: నిరుద్యోగుల జీవితాలతో అధికార ప్రభుత్వాలు చెలగాటం ఆడుకుంటున్నాయని ప్రభుత్వ మద్యం దుకాణ కార్మికులు ఆరోపిస్తున్నారు. " సేవ్ మై జాబ్" అంటూ చోడవరం ఎక్సైజ్ కార్యాలయం వద్ద మంగళవారం వారు ఆందోళనకు దిగారు. నిరుద్యోగులను అవసరం వున్నంత వరకు వాడుకున్నారని, " ఒడ్డు దాటాక తెప్ప తగలబెట్టిన " చందంగా ప్రభుత్వ వైన్ షాప్ కార్మికులను అధికార కూటమి ప్రభుత్వం వదిలేసారు అని ఆరోపిస్తున్నారు. గత ప్రభుత్వం హయాం లో పని చేస్తున్న వైన్ షాప్ వర్కర్లను, ఈ ప్రభుత్వం ఈ నాలుగు రోజులు పని చేయండి, విధులు వదిలి వెళ్ళిపోండి అంటూ తమ కుటుంబాలను రోడ్డున పడేసే విధంగా ప్రభుత్వం, అధికారులు ఆలోచనలు వున్నాయని చెబుతున్నారు. ఐదేళ్ల పాటు తమను వినియోగించుకున్న ప్రభుత్వం ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసి, తమ కుటుంబాలకు న్యాయం చేయాలని వారు కోరుతున్నారు. ఈ నెల 5 వరకు దుకాణాలు తెరవ వలసిందిగా ఎక్సైజ్ అధికారులు కోరినప్పటికీ, ప్రభుత్వ మద్యం దుకాణ0 కార్మికులు విధులను బహిష్కరించారు. దీంతో పట్టణంలోని మద్యం దుకాణాలు ముందే మూతపడ్డాయి.

ఉచిత ఇసుక హామీ తక్షణమే అమలు చేయాలి

విశాలంధ్ర - అచ్యుతాపురం: టిడిపి కూటమి ప్రభుత్వం ఇసుకను ఉచితంగా ఇస్తామని ఇచ్చిన హామీని అమలు చేయాలని సిపిఎం కన్వీనర్ ఆర్ రాము , సిఐటియు మండల కన్వీనర్ కే సోమునాయుడు డిమాండ్ చేశారు . మంగళవారం హరిపాలెం , దోసూరు , అచ్యుతాపురంలో భవన నిర్మాణ కార్మికులతో సమావేశాలు నిర్వహించారు. వారు మాట్లాడుతూ గత ప్రభుత్వం హయాంలో ఇసుక లభించకపోవడం రేట్లు పెరిగి పిచ్చలవిడి అవినీతి వలన ప్రజల్లో తీవ్ర అసంతృప్తి ఏర్పడి ఆగ్రహంతో వైసిపి ప్రభుత్వాన్ని గద్దె ది%శీ%చారు . ఈ నేపథ్యంలో తెలుగుదేశం కూటమీ ప్రభుత్వం గత ఎన్నికల్లో ఉచితంగా ఇసుక యిస్తామని హామీ ఇచ్చింది వందరోజుల కాలంలో ఇసుక విషయంలో గత ప్రభుత్వానికి ఈ ప్రభుత్వానికి తేడా లేకుండా పోయింది అనేక చోట్ల ఇసుక లభించడం లేదన్నారు . ఇసుక కొరత వలన భవన నిర్మాణం ఇబ్బందులు ఎదుర్కొం టుంది భవన నిర్మాణ కార్మికులకు ఉపాధి దొరకడం లేదన్నారు . ఇసుక ఆన్లైన్ విధానం ప్రవేశపెడుతున్నామని ప్రకటించిన ప్రభుత్వ ప్రకటనలకు , హామీలకు , ఆచరణకు పొంతన లేకుండా ధరల్లో తీవ్ర వ్యత్యాసం కనబడుతుందన్నారు . కాబట్టి ఉచిత ఇసుక హామీని అమలు చేయాలని ఈ నెల 4 న జరిగే ఆందోళన లో కార్మికులు , ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలన్నారు . ఈ కార్యక్రమంలో రాజు , శ్రీను , రమేష్, రాజు, రాజన్న అప్పలనాయుడు, బాబురావు, హరి, వసంత తదితరులు పాల్గొన్నారు.

ప్రమాదకర స్థితిలో ఆటస్థల పార్కులు...

విశాలాంధ్ర, తగరపువలస: భీమునిపట్నం స్థానిక జమ్మిచెరువు పార్కులో పిల్లల కోసం ఏర్పాటుచేసిన ఆట పరికరాలు శిథిలావస్థకు చేరాయి. ఊయలలు మరియు జారుడు బల్లలు పూర్తిగా నిరుపయోగ స్థితిలోకి మారాయి. రేపటినుండి దసరా సెలవులు ప్రారంభం కానున్న నేపథ్యంలో పిల్లలందరూ ఉదయం మరియు సాయంత్రం వేళలో ఈ పార్కులో ఆటలాడటం సాధారణం. ఈ ఆట పరికరాలు ప్రమాదకర స్థితిలో ఉండటం వలన పిల్లలు ఆటలాడేటప్పుడు ప్రమాదానికి గురయ్యే అవకాశం ఉంది కావున తక్షణమే జీవీఎంసీ అధికారులు ఆట పరికరాలను యథాస్థితికి చేర్చి వినియోగంలోకి తీసుకురావాలని భీమునిపట్నం ప్రజలు కోరుతున్నారు.

దేవీనవరాత్రుల పోస్టర్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే బండారు

విశాలాంధ్ర - వి.మాడుగుల: ఈ నెల 3వ తేదీ గురువారం నుండి 12వ తేదీ శనివారం వరకు మాడుగులలో సివిల్ అండ్ ఆర్టీసీ ఆటో మోటార్ యూనియన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శ్రీదేవి నవరాత్రుల సంబంధించి పోస్టర్‌ను మంగళవారం ఉదయం శ్రీదేవి ఆలయంలో మాడుగుల ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి మంగళవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో శ్రీమోదకొండమ్మ ఆలయ కమిటీ చైర్మన్ పుప్పాల అప్పలరాజు, శ్రీదేవి ఆలయ కమిటీ గౌరవ అధ్యక్షులు శ్రీనాథు శ్రీనివాసరావు, మాజీ సర్పంచ్ దంగేటి సూర్యారావు, ఉత్సవ కమిటీ అధ్యక్షులు ఎస్‌వి.కొండలరావు, కార్యదర్శి అన్నంనీడి ప్రసాదరావు తదితరులు పాల్గొన్నారు.